# వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.

## -మున్సిపల్ కమిషనర్ రవీందర్



కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ వర్షాకాలం దృష్ట్యా పలు వార్డులలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు రిపేరు చేసుకోవాల్సిందిగా లేదా కూల్చి వేసుకోవాలని కోరారు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాలని కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయవలసిందిగా రిపేరు చేసుకోవలసిందిగా లేదా కూల్చి వేసుకోవాలని నోటిసులు జారి చేయనైనది కావున ఇట్టి విషయం కోరుట్ల పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు

# కార్గిల్ విజయ దినోత్సవం.



కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) భారత సరిహద్దు వద్ద వాస్తవాధైన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీ సైన్యాన్ని సుమారు 80 రోజులు విరోచితం పోరాటంతో తరిమికొట్టి 1999 జూలై 26న ఆపరేషన్ విజయ్ ని విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళులర్పించి వారి ధైర్యం సాహసం త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాలు వందనాలు చేస్తుందని తెలిపారు శనివారం భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివస్ సందర్భంగా అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధా వేణి మహేష్ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పిండం గణేష్ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు గిన్నెల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు ఉరుమడ్ల బ్రహ్మం కమటం ఉదయ్ ఆది పల్లి మహేష్ గౌడ్ తోట రాజేశం ముల్క ఆంజనేయులు కిసాన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శులు మేకల గణేష్ చెట్లపల్లి ఓం ప్రకాష్ భారతీయ జనతా యువమోర్చా నాయకులు అందూర్తి రమేష్ పంబాల అజయ్ సంకు రమేష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## -బెల్లంపల్లి రూరల్ సిఐ హనోక్



బెల్లంపల్లి, జులై26 (వుదయం ప్రతినిధి) విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ సి హెచ్ హనోక్ అన్నారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రసాద్ తో కలిసి నెన్నెల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థులకు సైబర్ క్రైం, నేరాల పట్ల అవగాహన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని కోరారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఓ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమంగా జెండా గద్దెను నిర్మించారంటూ.

## -బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడికి నోటీసులు.



పరకాల జులై 26 (వుదయం ప్రతినిధి):అనుమతులు లేకుండా అక్రమంగా జెండా గద్దెను నిర్మించారంటూ నోటీసులు ఇచ్చిన ఘటన పరకాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం నేడు పరకాల నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఉంది. ఈ నేపథ్యంలో మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో కేటీఆర్ చేతిల మీదుగా బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించేందుకు స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా బీఆర్ఎస్ జెండా గద్దెను నూతనంగా నిర్మించారు. కాగా జెండా గద్దెను అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించారనే నేపంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెబోయిన రాజుకు నోటీసులు అందించారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు నివ్వెర పోయారు. స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఒత్తిడితోనే కార్యదర్శి నోటీసులు జారీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయొద్దని బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -సీఐ ఎ.రాంనరసింహా రెడ్డి



ధర్మపురి జులై 26(వుదయం విలేకరి): గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీఐ ఎ.రాంనరసింహా రెడ్డి హెచ్చరిం చారు. శనివారం గోదావరి నది పరీవాహక ప్రాంతాన్ని ఎస్సై ఉదయ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ఎగువ ప్రాంతా లైన కడెం ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుల నుండి గోదావరి నదిలోకి భారీగా నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ధర్మపురి పరిధిలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం అధికమైం ది. నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పలు సూచనలు చేయటం జరిగింది. గోదావరి నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. కావున భక్తులు స్నానానికి వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నదిలో చేపలు పట్టేందుకు లేదా పశువులను మేపేందుకు వెళ్లకూడదు. వర్షం సమయంలో చెట్ల కింద ఉండ కూడదు పిడుగుపాటు ప్రమాదం ఉండవచ్చు. రైతులు వ్యవసాయ బావుల వద్ద కరెంట్ మోటర్లను జాగ్రత్తగా వినియోగించాలి. శిథిలమైన ఇళ్లలో నివసించ కూడదు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ స్థంభాలు మరియు పరికరాలకు దూరంగా ఉండండి. వాహన దారులు వేగంగా ప్రయాణించ కుండా, రోడ్లపై నీటి ప్రవాహాన్ని పరిశీలించి, జాగ్రత్తగా ప్రయాణించాలి. కల్వర్టులపై అజాగ్రత్తగా దాటే ప్రయత్నాలు చేయ వద్దు. అత్యవసర సమయం లో 100 కు డయల్ చేసి పోలీసు సహాయం కోరగలరు. అందరూ జాగ్రత్తగా ఉండి, అధికారుల సూచనలు పాటించ గలరని సీఐ ఎ.రాంనరసింహా రెడ్డి హెచ్చరించారు.

# ఎమ్మెస్సార్ సతీమణి కి నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ మంత్రి మెన్నేని సత్యనారాయణ రావు సతీమణి సుగుణ ఇటీవల మృతిచెందగా శనివారం హైదరాబాదులో నిర్వహించిన ద్వాదశ దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి కూడా మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఎమ్మెస్సార్ కుమారుడు రంగారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వడి కృష్ణారావు

# ఎస్సైగా పదోన్నతి పొంది బదిలీ.



జన్నారం, జూలై 26(వుదయం విలేకరి) జన్నారం పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న గోగుర్ల ముత్యం ఎస్ఐగా పదోన్నతి పొంది ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు గత మూడున్నారు సంవత్సరాల గా జన్నారం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగే విదంగా కృషి చేస్తు,కౌన్సిలింగ్ ఇస్తూ రాజి కుదిర్చే వారు. కమ్యూనిటీ పోలీస్, సైబర్ నేరాలు పై ప్రజలకు అవగాహన కల్పించే వారు. ఈ సందర్భంగా ఎస్ఐగా పదోన్నతి పొందిన ముత్యం కు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# మరణించిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



పరకాల జులై 26 (వుదయం ప్రతినిధి): నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పర్షబోయిన అశోక్ అనారోగ్య కారణాలతో పది రోజుల క్రితం మరణించగా శనివారం రోజు 2000–2001 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు చలించిపోయి వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని 25 వేల రూపాయలు జమ చేసి దశదిన కర్మ రోజు మృతుని కుటుంబానికి అందజేస్తూ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో స్నేహితులు గౌరు రాముురెడ్డి, శివాజీ, శీలం దేవేందర్, సంగ ఐలయ్య,దూడే రవి, పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మెమెంటోను అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



# పరగడుపున వేప ఆకులు నమిలితే...

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్తశుద్ధి, చర్మఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. వేప ఆకులు చేదుగా ఉంటాయన్న విషయం అందరికి తెలిసిందే. కానీ వీటి ఆకుల ప్రయోజనం అంతా ఇంతా కాదు. కానీ వేప ఆకులు రక్తాన్ని శుభ్రపరచడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఒక వరం అని నిపుణులు పదేపదే చెబుతున్న మాట. వేప ఆకులు రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. అందువల్ల ఖాళీ కడుపుతో వేప ఆకులు తినడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఆయుర్వేదం ప్రస్తావించింది. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్త శుద్ధి, చర్మ ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. కడుపు, కాలేయం, జీర్ణక్రియ, చర్మంపై దీని ప్రభావం ఎంతగానో ఉంటుందని చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం.. వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ-వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 3-4 లేత వేప ఆకులను నమిలి తింటే, అది కడుపులోని అన్ని రకాల హానికరమైన కీటకాలను చంపుతుంది. అంతేకాకుండా మీకు గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే మీరు వేప ఆకులను తినవచ్చు. దీనిని తినడం వల్ల అనేక రకాల కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. వేప ఆకులలో కనిపించే రసం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం వారికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులలో ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్లు,

# ఎల్ఓసి మంజూరుకు కృషి.

## -ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన పల్లి జమున అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు


CHIEF MINISTER'S OFFICE

# బీసీ రిజర్వేషన్ బిల్లు పై ప్రజా ప్రతినిధులు ఒత్తిడి చేయాలి

జన్నారం, జూలై 26(వుదయం విలేఖరి) బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య అన్నారు. బీసీ లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కొరకు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో రాష్ట్రపతి పంపించినందున కేంద్ర ప్రభుత్వము గత మూడు నాలుగు నెలలుగా ఆ బిల్లును ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు రాజీనామా చేసి పార్టీ అధినాయకులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్,మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్,మండల తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు ముల్కల్ల ప్రభాకర్, పొనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్ గౌడ్, ఎనగందుల రాములు పాల్గొన్నారు.



# ఆర్ఎంపీ,పీఎంపీ సంఘ అభివృద్ధికి చేయూత

## -గ్రామీణ వైద్య సేవల్లో ఆర్ఎంపి పిఎంపీ లదే కీలక పాత్ర

ధర్మపురి జులై 26(వుదయం విలేకరి):గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపి పిఎంపి లదే కీలక పాత్ర అని, వారి సేవలు వెలకట్టలేమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామేర రామ్ సుధాకర్ అన్నారు. ధర్మపురి మండలం ఆర్ఎంపి & పిఎంపి సంఘ అభివృద్ధి కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర.రామ్ సుధాకర్ తన వంతు గా10 వేల రూపాయల నగదు ను విరాళంగా ఆర్ఎంపీ & పీ ఎంపీ అధ్యక్షుడు వేముల నరేష్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు వేముల నరేశ్, కమిటీ సభ్యులు సుధాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎంపీ %డ%పీఎంపీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## -సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు

కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండొద్దు చెరువులు వాగుల వద్దకు వెళ్లొద్దని విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త వహించాలని అన్నారు నది పరివాహక ప్రాంతాల్లో కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు శిథిలావస్థలో (కూలీ పోయే) ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలన్నారు అదే విధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురైయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు తెలిపారు



# బీజేవైఎం ఆధ్వర్యంలో చౌరస్తా నుండి పోచం మైదానం వరకు కాగడాల ర్యాలీ.

## -ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.




వరంగల్ వారు. దయం ప్రతినిధి జులై 26 వరంగల్ పట్టణంలో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా వరంగల్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదానం వరకు కాగడాల ర్యాలీని యువత మరియు నగర ప్రముఖులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నిర్వహించినారు. తదుపరి వారు మాట్లాడుతూ కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా కాగడా ప్రదర్శన చేయడం జరిగిందని ఆనాడు పిరికిపంద పాకిస్తాన్ గుంట నక్క చర్యను భారత ఆర్మీ దీటుగా జవాబిస్తూ కార్గిల్లో విజయదుందుభి మోగించి భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ఈరోజుకి 26 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో ఆ యొక్క భీకర యుద్ధంలో అసువులు బాసిన భారత జవాన్లకు నివాళులర్పిస్తూ వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదానం సర్కిల్ వరకు భారీ కాగడ ప్రదర్శన చేస్తూ ప్రతి ఒక్క జవాను కు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం నియామకం





జయశంకర్ భూపాలపల్లి జులై 26(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ గా పంపకాని తిరుమల సమ్మయ్య, వైస్ చైర్మన్ చీరాల బ్రహ్మర్షి, డైరెక్టర్లుగా ముల్కల శ్రీనివాస్ రెడ్డి సూరారం, ఇర్షాద్ అహ్మద్, పోత రామకృష్ణ మహాదేవపూర్, గోమాస సడవలి సంద్రుపల్లి, పలిమెల మండలం నుండి దాసరి సంతోష్ లకు మార్కెట్ కమిటీ పదవులు వరించాయి. మహాదేవపూర్ ఉమ్మడి మండలానికి పెద్దపీట వేస్తూ 5 డైరెక్టర్ పదవులు ఇవ్వడం పట్ల ఉమ్మడి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన పాలకవర్గం రెండేళ్ల పాటు పనిచేయని ఉందని తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఎద్దుల శ్రీధర్ బాబు టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులకు కృతజ్ఞతలు తెలిపారు

# కష్టపడి చదివితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు : లింగాల రవికుమార్, కనకరాజు



మధిర టౌన్ జులై 26 (వుదయం ప్రతినిధి) కష్టపడి చదివితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఆయుష్ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం సూపరిండెంట్ లింగాల కనకరాజు, ఆయుష్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సక్కుర్తి ప్రకాష్ రావు, ఆయుష్ రిటైర్డ్ ఉద్యోగి గణపతి రెడ్డి అన్నారు. ఖమ్మం ఆయుర్వేదిక్ వైద్యశాలలో పార్టుటైమ్ గా పిటిఎస్ విధులు నిర్వహిస్తున్న శ్రీగాద వజ్రమ్మ కుమారుడు పి. మహేష్ పెద్దపల్లి యునాని వైద్యాధికారిగా నియమితులైన సందర్భంగా శనివారం వారు ఆమెను నంగానన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రమ్మ పార్ట్ టైంగా చిన్న ఉద్యోగం చేస్తూ తన కుమారుని కష్టపడి చదివించిన వజ్రమ్మ విధులు నిర్వహిస్తున్న శాఖలోని ఉద్యోగం సాధించడంఅభినందనీయమన్నారు. చదువు అనేది ఎవరి సొత్తు కాదని, కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని మహేష్ నిరూపించారన్నారు. చదువుకు మించిన సంపద లేదని, భర్త మృతి చెందినా, వజ్రమ్మ తన కుమారుడిని ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువు చదివించారన్నారు. నేటి తరం తప్పనిసరిగా వజ్రమ్మను మహేష్ ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రధానమైన లక్ష్యంతో తన తల్లి వజ్రమ్మ సహకారంతో డాక్టర్ విద్యను పూర్తి చేసి వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పైన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.

**-30, 31 న జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.**



నల్లవెల్లి జులై 26 (వుదయం ప్రతినిధి): పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఈరోజు నల్లబెల్లి మండలంలో సిపిఐ మూడవ మండల మహాసభ చింతకింది కుమారస్వామి అధ్యక్షతన సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగినది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజా సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు లాభం చేసే విధానాలను అవలంబిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ సంపన్నులకు సబ్సిడీలు ఇస్తు దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో నిరుద్యోగం పెరగడానికి కారణమవుతున్నారన్నారు. రైతుల కార్మికుల సంక్షేమం వీడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తూ కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తావుందని, అధిక ధరలను పెంచుతున్న ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలు తప్పవన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుంటే గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వాన్ని కూడా ప్రజలు గద్దెదించుతారన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిద్ది పార్థసారథి ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయితే యాకోబు సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు పిట్టల సతీష్ కడియాల క్రాంతి కుమార్, జక్కుల రవి, సమ్మయ్య, లక్ష్మి నారాయణ, వైనాల జంపయ్య, వీరాస్వామి, ఉడుత వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే ఢిల్లీ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక.

**-టియుడబ్ల్యూజే ఢిల్లీ నూతన కార్యవర్గ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు షికారి రామకృష్ణ**




కోరుట్ల జూలై 26 (వుదయం ప్రతినిధి) దేశ రాజధాని ఢిల్లీ వేదికగా తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం దశాబ్ద కాలానికి పైగా పనిచేస్తున్న టియుడబ్ల్యూజే ఢిల్లీ విభాగానికి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది అధ్యక్షులుగా నాగిళ్ల వెంకటేష్ (సాక్షి) ప్రధాన కార్యదర్శిగా మేక గోపికృష్ణ (టీవీ9) ఉపాధ్యక్షులుగా వంగ తిరుపతి (వెలుగు) పబ్బ సురేష్ కోశాధికారిగా ఎన్నోజు (ఎన్ టీవి) కార్యదర్శులుగా రాజ్కుమార్ గుజరాతి కామరాజు లింగారెడ్డి ఢిల్లీ కమిటీ ప్రత్యేక సలహాదారుగా విజయకుమార్ సతీష్ ముక్కామల రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాజశేఖర్ రెడ్డి సిరీస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు షికారి రామకృష్ణ పాల్గొన్నారు టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ టీయూజే ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అమ్మవారి భాస్కర్ కోశాధికారి యోగానంద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి నాయక్ ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు అమలు చేస్తున్న పది లక్షల రూపాయల ఆరోగ్య బీమా పథకం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందన్నారు రాష్ట్రంలో అర్హత గల జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రకటించిన పదికోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.



రాయపర్తి జులై 26 (వుదయం ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వరంగల్ జిల్లా మత్స్యకారుల శాఖ అధికారి నాగమణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు స్ఫూర్తి కార్యక్రమానికి జిల్లా మత్స్య శాఖ ఆఫీసర్ నాగమణి గ హాజరై అనంతరం మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు వివిధ రంగాలలో గొప్ప విజయాలు సాధిస్తున్నారు. ముఖ్యంగా గురుకుల విద్యార్థుల్లో పరిశుభ్రత యొక్క ఆవశ్యకత అవగాహన కల్పిస్తూ విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ నైపుణ్యాలనీఅభ్యసించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ కే లీలా, ఎ జ్యోతి, ఉపాధ్యయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మధిర జూలై 26 (వుదయం ప్రతినిధి) కృష్ణాపురం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కచే కేటాయించిన ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని వచ్చిన ఆదేశాల మేరకు లబ్ధిదారులకి కృష్ణాపురం గ్రామంలో వచ్చిన 14 ఇల్లు హౌసింగ్ ఇళ్లను ఏఈ,పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ముగ్గులు పోసి పనులు మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వేల్పుల చెంచయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహారావు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భద్రకాళి ధర్మకర్తకు సన్మానం



హనుమకొండ, జూలై 26(వుదయం జిల్లా ప్రతినిధి) : భద్రకాళి ఆలయ ధర్మకర్త పాలడుగుల ఆంజనేయులుకు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. శనివారం సోమిడి పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కాజీపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి తమ స్నేహితుడైన పాలడుగుల ఆంజనేయులుకు భద్రకాళి దేవాలయ ధర్మకర్తగా నియమితుడైనందుకు మిత్రులందరి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ పాఠశాల గత మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

**-డి.ఐ.జి. లాల్ శంకర్ చౌహాన్**



అలంపూర్ జూలై 26(వుదయం ప్రతినిధి) శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను డి.ఐ.జి. లాల్ శంకర్ చౌహాన్ దర్శించుకున్నారు. ఆలయాల అర్చకులు వారికి పూర్ణ కుంభం తొ స్వాగతం పలికి అమ్మ వారిని, స్వామి వారిని దర్శినం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆర్ పురందర్ కుమార్ తెల్పిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు, అలంపూర్ సి.ఐ. రవి బాబు, యస్.ఐ. వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు



గద్వాల్ జూలై 26(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరుదైన చికిత్స చేశారు. జిల్లా ఆసుపత్రి వైద్యులు 20 ఏళ్లుగా కడుపు నొప్పితో ఇబ్బంది పడుతున్న మహిళకు హెర్నియ ఆపరేషన్ లో భాగంగా 4 గంటల పాటు శ్రమించి ముడుచుకుపోయిన పేగులను విడదీసి ఆపరేషన్ నిర్వహించారు. సర్జరీ అనంతరం మహిళ ఆరోగ్యంగా ఉందని డాక్టర్లు తెలిపారు. అలాగే ఉమ్మ నీరు ఎక్కువగా ఉండటంతో ఓ మహిళకు ఆపరేషన్ చేసి బిడ్డకు జన్మనిచ్చిందని ఆ తర్వాత ఇబ్బంది పడటంతో మహిళ క్రిటికల్ పొజిషన్లో ఆసుపత్రికి రాగ ఆమెకు కూడ చికిత్స చేసి ఇబ్బంది పడిన మహిళను ఆపరేషన్ చేసి సక్సెస్ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఈ సర్జరీలో డాక్టర్ విపంచి, డాక్టర్ కేచరి, డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ స్పందన పాల్గొన్నరు.


# రోడ్లు రిపేర్ చేసి ప్రజలను ప్రమాదాల బారు నుండి రక్షించండి.

**-అధికారులు దయచే స్పందించండి.. మడికొండ బ్రదర్స్**



పరకాల జులై 26. (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని పాత ఎటిఎం సెంటర్లో మరియు ఆర్టీసీ డిపో సమీపంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నడిరోడ్డు మధ్యలో పెద్దగా గుంతలు ఏర్పడి వర్షపు నీళ్లు నిలిచి గుంతలు ఏర్పడకపోవడంతో బస్సు, లారీ, కార్లు మరియు ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి, ఆక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి , మున్సిపల్ మరియు పోలీస్ శాఖకు సంబందించిన అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డు మధ్యలో ఎర్పడిన గుంతలు పుడిపించగలరని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ పరకాల ప్రాంత ప్రజల పక్షాన సంబందింత అధికారులను కోరినట్లు తెలిపారు.

# చెట్ల కొమ్మల మధ్యలో నుండి విద్యుత్ తీగలు



బెల్లంపల్లి, జులై26 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని కాసిపేట గ్రామంలో చెట్ల కొమ్మల మధ్యలో ఉన్న విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తాకి అప్పుడప్పుడు మంటలు చెలరేగుతున్నాయని, వర్షాకాల నేపథ్యంలో భారీ ఈదురు గాలులకు కొమ్మల మధ్య ఉన్న విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఏపుగా పెరిగిన కొమ్మలను తీసివేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని మూడో వార్డు ప్రజలు కోరుతున్నారు.

# స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత.



వరంగల్ జులై26 (వుదయం ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు, ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడవడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల యూత్ అధ్యక్షుడు

**-ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు రాజు.**



ఖానాపురం జూలై 26 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఎలగందుల రాజు అధికారులతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 64 ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను అధికారులతో కలిసి శనివారం లబ్ధిదారుల ఇండ్లను పరిశీలిస్తూ, త్వరగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలుపుతూ, ప్రస్తుతానికి 3 ఇండ్లు స్లాబ్ లేవాలుకాగా 4 ఇండ్లు దర్వాజలెవలు 11 ఇండ్లు బేస్మెంట్ లెవల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని నిర్మాణాలు అయిన వరకు ప్రతి ఒక్కరికి పేమెంటు అకౌంట్లో జమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఏఈ నవీన, పంచాయతీ కార్యదర్శి మాలతి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి జూలై 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామ రైతు వేదికలో ప్రారంభించి లబ్ధిదారులకి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పంపిణీ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నటువంటి రేషన్ కార్డులు నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో వారి కళ నెరవేరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చల్లగుళ్ళ కృష్ణయ్య గాదె చెన్నారావు ఆర్ ఐ జానీ సీనియర్ అసిస్టెంట్ హరిప్రసాద్ సూర్య తదితరులు పాల్గొన్నారు